మీరే చదువరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

మీరే విలేకరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

ఆదివారం SUNDAY 9-11-2025 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 | సంచిక: 130 Issue: 130

Published From Jagitial

www.evarthalu.com


09 నవంబర్ 2025 - ఆదివారం. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం. దక్షిణాయనం - శరత్ ఋతువు. కార్తీక మాసం - కృష్ణపక్షం. సూర్యోదయం - ఉ. 6:21. సూర్యాస్తమయం - సా. 5:38. తిథిః. పంచమి రా. 1:59o వరకు. తరువాత షష్ఠి. సంస్కృత వారం. భాను వాసరః. నక్షత్రం. ఆరుద్ర రా. 8:08 వరకు. తరువాత పునర్వసు. యోగం. సిద్ధ మ. 3:00 వరకు. కరణం. కౌలవ మ. 3:11 వరకు. తైతుల రా. 1:59o వరకు. వర్జ్యం తె. 5:45 నుండి ఉ. 7:13 వరకు. దుర్ముహూర్తం. సా. 4:07 నుండి సా. 4:52 వరకు. రాహుకాలం. సా. 4:13 నుండి సా. 5:38 వరకు. యమగండం. ఉ. 11:59 నుండి మ. 1:24 వరకు. గుళికాకాలం. మ. 2:48 నుండి సా. 4:13 వరకు. బ్రహ్మముహూర్తం. తె. 4:45 నుండి తె. 5:33 వరకు. అమృత ఘడియలు. ఉ. 11:02 నుండి మ. 12:30 వరకు. అభిజిత్ ముహూర్తం. ఉ. 11:37 నుండి మ. 12:22 వరకు. గమనిక: "o" అనగా మరుసటి రోజున




## డిజిటల్ గోల్డ్ కొంటున్నారా.. జాగ్రత్త!

### కొనుగోలుదారులకు సెబీ అలర్ట్

డిజిటల్ గోల్డ్ కొనుగోలుదారులకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక సూచన చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే బంగారం ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్వెస్టర్లకు సూచించింది.

› 2



## వాట్సాప్ నుంచి వేరే యాప్స్‌కు మెసేజ్

### ఫొటోలు, వీడియోలు, ఫైల్స్ పంపుకునేందుకు అనుమతి

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్, వినియోగదారుల కోసం ఒక వినూత్న ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. 'క్రాస్-ప్లాట్‌ఫామ్ చాట్' పేరుతో రానున్న ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు ఇతర మెసేజింగ్ యాప్‌ల నుంచి కూడా నేరుగా వాట్సప్‌లో మెసేజీలు స్వీకరించవచ్చు, పంపవచ్చు.

› 2




## శాంసంగ్ ఫోన్లు హ్యాకయ్యే ప్రమాదం!

### పాలోఆల్టో నెట్‌వర్క్ హెచ్చరిక

సైబర్ నేరగాళ్ల కొత్త పన్నాగం శాంసంగ్ ఫోన్ యూజర్లను లక్ష్యంగా చేసుకుంది. గుర్తు తెలియని వాట్సాప్ ఖాతాల నుంచి వచ్చే చిత్రాలను ఇప్పుడు జాగ్రత్తగా చూడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వాటిని క్లిక్ చేయగానే 'ల్యాండ్‌ఫాల్' అనే ప్రమాదకరమైన స్పైవేర్ మన ఫోన్‌లోకి చొరబడుతోంది.

› 2




'హైదరాబాద్ నగరంపై కేసీఆర్ ముద్రను చెరపడం నీ జేజమ్మతో కూడా కాదు' అని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ కిటికీలో నుండి చూస్తే నీకు కనపడే తీగల వంతెన కట్టింది కేసీఆర్ కాదా..

# నీ జేజమ్మ తరం కాదు!

### హైదరాబాద్‌పై కేసీఆర్ ముద్ర చెరపలేరు.. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): రోజూ మీ ఇంటికి వెళ్లేటప్పుడు కనిపించే టీ హబ్ గాని, స్టీల్ బ్రిడ్జి గాని కేసీఆర్ గారు కట్టింది కాదా.. అని హరీశ్‌రావు అడిగారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలో 100 కోట్లతో రేవంత్ రెడ్డి కొత్త నివాసం నిర్మిస్తున్నాడు. కేసీఆర్, మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్‌లో ఎస్టీపీలు కట్టారు. ఈరోజు హైదరాబాద్‌లో వరదలు వచ్చినా నీళ్లు రాకుండా ప్రణాళిక చేసి ఎస్టీపీలు నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. 'తలసాని శ్రీనివాస్ యాదవ్ వారి నియోజకవర్గంలో వరద బాధితులకు సహాయం అందించడానికి నన్ను పిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలాల్లో పూడిక తీయకపోవడం వల్ల బస్తీలో నీళ్లు వచ్చి ఇల్లు మునిగిపోయాయి అని చెప్పారు. నాలాల్లో పూడిక తీయకపోవడం వల్ల హైదరాబాదులో వరదలు వచ్చాయి. వరదలకు కారణం రేవంత్ రెడ్డినే' అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. 'ఉద్యోగాల నోటిఫికేషన్లపై ఊకదంపుడు ఉపన్యాసమే తప్ప ఏమి లేదు.. అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక నోటిఫికేషన్ అయినా ఇచ్చావా రేవంత్ రెడ్డి? గాలి మాటలు తప్ప ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడడు ముఖ్యమంత్రి. పది రోజులు అసెంబ్లీ పెట్టు. ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతుబంధు మీద చర్చిద్దాం అంటే ఒక్కరోజు అసెంబ్లీ పెట్టి పారిపోయాడు ఈ ముఖ్యమంత్రి. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడు ఈ ముఖ్యమంత్రి. పేద ప్రజల కన్నీళ్లు తుడిచే ఒక్క ప్రణాళికైనా ఈ ప్రభుత్వానికి ఉందా? కామారెడ్డిలో వరద బాధితులకు ఒక రూపాయి అయినా

- తరువాయి 2 వ పేజీలో...

# రేవంత్ తాత దిగొచ్చినా..! వాళ్లను ఎవరూ కాపాడలేరు

### పోలీసులు నకరాలు చేస్తున్నరు.. ఒక్కొక్కరి పేరు రాసిపెట్టుకుంటా

### ఎగిరెగిరి పడేటోళ్ల తోకలు కట్ చేస్తా.. 14 తర్వాత రాష్ట్రంలో కొత్త తుఫాను

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




కొంతమంది ఆకు రౌడీలు, గుండాలు.. కొంతమంది పోలీసులు నకరాలు ఎక్కువ చేస్తున్నారు.. 500 రోజుల్లో మన ప్రభుత్వం రాబోతుంది.. ఒక్కొకరి పేరు రాసి పెట్టుకుంటా.. ఎవడెవడు ఎగిరి పడుతున్నాడో వాడి తోక కట్ చేస్తా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు.

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): రేవంత్ రెడ్డి కాదు, వాడి తాత వాడి అయ్య దిగొచ్చినా మిమ్మల్ని కాపాడలేడు అని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. 'మీరు భయడపడకండి.. కొంత మంది ఆకురౌడీలు, గుండాగాళ్లు ఓటు వేయకపోతే ఏమో చేస్తామని అంటున్నారట. 14 తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కొత్త తుపాను వస్తది. టీఆర్ఎస్ ప్రభుత్వం 500 రోజుల్లో రాబోతుంది. కొంత మంది పోలీసోళ్లు నకరాలు ఎక్కువ చేస్తున్నారు. పేర్లు రాసిపెట్టుకుంటాం. ఏ పోలీసోడు అయితే నకరాలు చేస్తుండో వారి తోక కట్ చేసే బాధ్యత నాది. రెండేండ్లలో ప్రభుత్వం వస్తది.. ఎవరైతే ఎగిరెగిరి పడుతున్నాడో.. పోలీసోడు, ఆకురౌడీలు యాది పెట్టుకోండి. రేవంత్ రెడ్డి కాదు వాని తాత, వాని అయ్య దిగొచ్చినా మిమ్మల్ని ఎవరూ రక్షించలేడు. మా షరీఫ్‌ను తీసుకుపోయి ఏదో బలిమిటికి కండువా కప్పినట్టు అనుకున్నారా.. 14 నాడు చూపెడతది తెలంగాణ తన సత్తా. జూబ్లీహిల్స్ ఆడబిడ్డలు చూపిస్తరు

- తరువాయి 2 వ పేజీలో...


## బంగారం-వెండి ధరలు



బంగారం-వెండి ధరలు (హైదరాబాద్‌లో)

| | |
|---|---|
| (గ్రాము-24 క్యారెట్స్): | రూ.12,202 |
| వెండి (గ్రాము): | రూ.165 |
| ప్లాటినం (గ్రాము): | రూ.4,398 |

## విశ్వవాణి



సర్జరీ చేస్తుంటే రోగి ఫోన్ రికార్డింగ్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. అయితే, సర్జరీ చేస్తున్నంతసేపు అతడిని వైద్య సిబ్బంది దారుణంగా దూషించారు. అనస్తీషియా ఇవ్వడంతో ఆ విషయం అతడికి తెలియరాలేదు. కానీ, తర్వాత ఫోన్‌లో రికార్డు అయిన విజువల్స్‌తో కోర్టులో కేసు దాఖలు చేసి, సదరు హాస్పిటల్ నుంచి 5 లక్షల డాలర్ల నష్టపరిహారం పొందాడు.

# రేవంత్ తెలంగాణకు శాపం



### రాష్ట్రానికి కాంగ్రెస్ వెన్నుపోటు.. హామీల పేరుతో ప్రజలకు మోసం

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి తథ్యం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు.

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): బీజేపీ ఆఫీసులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'ఎన్నికల హామీల గురించి సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కమాట మాట్లాడరు. హామీలు ఏం అమలు చేశారో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పరు. సీఎం రేవంత్ నాపై చేసిన వ్యాఖ్యలను నిరూపించాలి. ఆయన నాపై వ్యక్తిగత విమర్శలు చేసినా నేను భయపడను. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు రేవంత్ ఏం

- తరువాయి 2 వ పేజీలో...



బీహార్‌లో మొదటి దశ ఎన్నికలు ముగియగా.. అక్టోబర్ 11న రెండో దశ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అధికార, విపక్ష పార్టీలు హెూరాహెూరీగా ప్రచారాలు చేస్తున్నాయి.

# ప్రజలకు ఆర్జేడీ రివాల్వర్లు

### జంగిల్‌రాజ్ సర్కారు రావొద్దు.. ప్రధాని నరేంద్ర మోదీ

పాట్నా: సీతామర్హిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. బీహార్ విద్యార్థులకు మేము ల్యాప్‌టాప్‌లు ఇందిస్తే వాళ్లు రివల్వర్లు ఇస్తున్నారంటూ ఆర్డేడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'విద్యార్థులకు మేము కంప్యూటర్లు, ఫుట్‌బాల్, హాకీ స్టిక్‌లు ఇస్తున్నాం. ఆర్జేడీ మాత్రం ప్రజలకు రివాల్వర్లు ఇవ్వడంపై మాట్లాడుతోంది. ప్రజలు తుపాకుల ప్రభుత్వం కావాలని కోరడం లేదు. ఆర్జేడీ ఎన్నికల ప్రచారంలో జంగిల్‌రాజ్ పాటలు, నినాదాలు వింటే షాక్ అవుతారు. పిల్లలను దోపిడీదారులుగా మార్చేందుకు యత్నిస్తున్నారు. బిహార్‌లో పిల్లలు డాక్టర్లు కావాలా లేదా దోపిడీదారులు

- తరువాయి 2 వ పేజీలో...



# పొలంలో 2000 కోళ్లు

### వదిలేసి వెళ్లిన అజ్ఞాత వ్యక్తులు.. సిద్దిపేట-ఎల్కతుర్తి రహదారిపై ఘటన

ఎల్కతుర్తి, నవంబర్ 8 (ఈవార్తలు): సిద్దిపేట-ఎల్కతుర్తి రహదారిపై శనివారం ఉదయం ఈ ఆసక్తికర ఘటన జరిగింది. కొందరు అజ్ఞాత వ్యక్తులు ఒక్కటి రెండు కాదు, సుమారు 2,000 నాటు కోళ్లను రోడ్డు మీద వదిలేసి దూరమయ్యారు. ఈ కోళ్లు ఒక్కసారిగా పొలాలు, రోడ్ల చుట్టూ కనిపించడంతో స్థానికులు వాటిని పట్టుకునేందుకు

- తరువాయి 2 వ పేజీలో...

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### రాష్ట్రపతి ఆమోదం.. షెడ్యూల్ విడుదల



పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయని కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది.

› 2



# 300 క్వింటాళ్ల పత్తి బుగ్గి

బెజ్జంకి, నవంబర్ 8 (ఈవార్తలు): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. 300 క్వింటాళ్ల పత్తి మంటల్లో కాలిపోయింది. తన పంట కాలిపోవడాన్ని చూసి రైతు పడిన ఆవేదన అందర్ని కంటతడి పెట్టిస్తోంది. ఇక వివరాల్లోకి వెళ్తే.. బెజ్జంకికి చెందిన బండి ఐలయ్య అనే రైతుకు 10 ఎకరాల భూమి ఉంది. తన భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వాటిలో

- తరువాయి 2 వ పేజీలో...

## రాశి ఫలాలు

09-11-2025

మేషం: చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలతో ముందుకు సాగుతారు. వృత్తి, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. విలువైన సమాచారం అందుతుంది.

వృషభం: వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు అధికమౌతాయి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహపరుస్తుంది. చేపట్టిన పనుల్లో తొందరపాటు పనిచేయదు. కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు ఉంటాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

మిధునం: స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.సమాజంలో పరిచయాలు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సంతాన విద్య ఉద్యోగ విషయంలో శుభవార్తలు అందుతాయి. సన్నిహితులతో వివాదాలు పరిష్కారమౌతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది.

కర్కాటకం: కుటుంబ సభ్యులతో స్వల్పవివాదాలు ఉంటాయి. ఆర్థిక విషయాలు నిరుత్సాహపరుస్తాయి. చేపట్టిన పనులు వాయిదా వేస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. చేపట్టిన పనులలో శ్రమ పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

సింహం: వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి. నూతన మిత్రుల పరిచయం ఉత్సాహనిస్తుంది. దైవ సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగమున పదోన్నతులు పెరుగుతాయి. మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి.

కన్య: ఆస్తి విషయాలలో ఒప్పందాలు వాయిదా పడుతాయి. కుటుంబ సభ్యులతో శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి. పాతమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. విందువినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

తుల: చిన్ననాటి మిత్రులతో ఆలయాలు సందర్శిస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులుంటాయి. స్వల్ప ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. ఇంటా బయట బాధ్యతలు పెరుగుతాయి. మిత్రులతో మాటపట్టింపులు ఉంటాయి.

వృశ్చికం: ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు ఉంటాయి. వ్యాపార, ఉద్యోగాలలో ఆకస్మిక మార్పులు ఉండవచ్చు. విద్యార్థులకు కొంత నిరుత్సాహం తప్పదు. ధనపరంగా ఇబ్బందులు తప్పవు. చేపట్టిన పనులలో శ్రమాధిక్యత పెరుగుతుంది.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులుంటాయి. కొత్త పనులు చేపడతారు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తినిస్తాయి. దైవ చింతన పెరుగుతుంది. అధికారుల నుండి విమర్శలు తప్పవు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మకరం: వ్యాపారాలలో కీలక నిర్ణయాలు అమలుపరుస్తారు. నిరుద్యోగయత్నాలు అనుకూలిస్తాయి. ఆర్థిక పురోగతి కలుగుతుంది. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. ఆప్తుల నుండి శుభకర్య ఆహ్వానాలు అందుతాయి.

కుంభం: ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబ వ్యవహారాలలో స్వల్ప ఆటంకాలు ఉంటాయి. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు ఉంటాయి. దూరపు బంధువులను కలుసుకుంటారు. ఆర్థిక సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. కుటుంబ సభ్యులతో వివాదాలు ఉంటాయి.

మీనం: కుటుంబంలో చికాకులు తప్పవు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులుంటాయి. నూతన రుణ ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలలో నిరుత్సాహం తప్పదు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. బంధువులతో అకారణ వివాదాలు కలుగుతాయి. కొందరి ప్రవర్తన చికాకు పరుస్తాయి.

# రేవంత్ తెలంగాణకు శాపం


**మొదటి పేజీ తరువాయి**

చేశారో చెప్పాలి. రేవంత్ రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు విశ్వసించడం లేదు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది. ఆరు గ్యారెంటీల గురించి కాంగ్రెస్ ఎందుకు మాట్లాడటం లేదు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి తథ్యం. వాస్తవాలకు విరుద్ధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. నన్ను విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల కేసు ఏమైంది? ఫార్మా కంపెనీలు, పారిశ్రామికవేత్తలను బెదిరించి వేల కోట్లు వసూలు చేశారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ రెడ్డి, కేసీఆర్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. నేను ఏం చేశాను అనేది ప్రజలకు తెలుసు' అంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీలు. బీజేపీ కుటుంబ పార్టీ కాదు. చిన్న అవినీతి ఆరోపణలు లేకుండా కేంద్రంలో పని చేస్తున్నాం. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫేక్ వీడియోలు తయారు చేసి గెలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్. ఇప్పుడు జూబ్లీహిల్స్ సైతం అదే విధంగా గెలవాలని చూస్తున్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి లక్ష కోట్లు కక్కిస్తామని ఊరూరా ప్రచారం చేశారు. లక్ష రూపాయలైనా కక్కించారా? ఢిల్లీ స్థాయిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఒప్పందం కుదిరింది నిజం కాదా? బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. మరి కనీసం ఒక్కరి మీద అయిన కేసులు ఎందుకు పెట్టలేదు? ఖర్చు లేనిది కాబట్టి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం. హైదరాబాద్‌కు కేంద్రం చేసిన అభివృద్ధిపై వివరాలు ఇచ్చాను. మీరు టైమ్ ఇస్తే హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం. రాహుల్-కేసీఆర్ బ్రదర్స్. కేసీఆర్‌ను కాపాడుతోంది రాహుల్ గాంధీ కాదా? కాకుంటే కేసీఆర్ మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రేవంత్ ది ఫేక్, ఫ్రాడ్, ఫాల్స్ ఫెయిల్యూర్ గవర్నమెంట్. రేవంత్ తెలంగాణకు పట్టిన శాపం. తెర వెనుక రాజకీయాలు చేయడంలో రేవంత్ దిట్ట' అని ఘాటు విమర్శలు చేశారు.



# వాట్సాప్ నుంచి వేరే యాప్స్‌కు మెసేజ్

**ఫొటోలు, వీడియోలు, ఫైల్స్ పంపుకునేందుకు అనుమతి**



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్, వినియోగదారుల కోసం ఒక వినూత్న ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. 'క్రాస్-ప్లాట్‌ఫామ్ చాట్' పేరుతో రానున్న ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు ఇతర మెసేజింగ్ యాప్‌ల నుంచి కూడా నేరుగా వాట్సప్‌లో మెసేజ్‌లు స్వీకరించవచ్చు, పంపవచ్చు. యూరోపియన్ యూనియన్ (ఈయూ) డిజిటల్ మార్కెట్స్ యాక్ట్ నిబంధనలకు అనుగుణంగా వాట్సప్ ఈ మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాట్సప్ అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు అందించే 'వాబీటా ఇన్ఫో' కథనం ప్రకారం, ఈ ఫీచర్ ప్రస్తుతం పరీక్షల దశలో ఉంది. ఇది వచ్చే ఏడాది యూజర్లకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ఫీచర్ ద్వారా యూజర్లు ఇతర యాప్‌లకు ఫొటోలు, వీడియోలు, వాయిస్ నోట్స్, డాక్యుమెంట్లు వంటివి పంపుకోవచ్చు. అయితే, వాట్సప్‌కు ప్రత్యేకమైన స్టేటస్ అప్‌డేట్లు, డిసప్పియరింగ్ మెసేజ్‌లు, స్టిక్కర్లు వంటివి పంపేందుకు అవకాశం ఉండదు. ఈ ఫీచర్‌ను వినియోగించాలనుకునే యూజర్లు వాట్సప్ సెట్టింగ్స్‌లోని 'అకౌంట్' విభాగానికి వెళ్లి, అక్కడ 'థర్డ్-పార్టీ చాట్స్' ఆప్షన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. యూజర్లు తమకు వచ్చే మెసేజ్‌లను 'కంబైన్డ్' లేదా 'సపరేట్' ఇన్‌బాక్స్‌లలో చూసుకునే అవకాశం ఉంటుంది. కంబైన్డ్ ఆప్షన్ ఎంచుకుంటే వాట్సప్, ఇతర యాప్స్ చాట్స్ అన్నీ ఒకేచోట కనిపిస్తాయి. సపరేట్ ఆప్షన్ ద్వారా థర్డ్-పార్టీ చాట్స్‌ను ఒక ప్రత్యేక ఫోల్డర్‌లో భద్రపరచుకోవచ్చు. ముఖ్యంగా, థర్డ్-పార్టీ యాప్స్ నుంచి వచ్చే చాట్స్‌కు కూడా వాట్సప్ ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ భద్రతను అందిస్తుండటం గమనార్హం. అయితే, ప్రతి యాప్‌కు సొంత డేటా ప్రొటెక్షన్ విధానాలు ఉండే అవకాశం ఉందని వాట్సప్ స్పష్టం చేసింది. ఈ ఫీచర్ పూర్తిగా ఆప్షనల్ అని, వినియోగదారులకు ఇష్టం లేకపోతే దీన్ని ఆఫ్ చేసుకునే సౌకర్యం కూడా ఉంటుందని వాబీటా ఇన్ఫో వివరించింది.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**రాష్ట్రపతి ఆమోదం.. షెడ్యూల్ విడుదల**

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయని కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. మొత్తం 19 రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడించారు. శీతాకాల సమావేశాల నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. "పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదించారు" అని కిరణ్ రిజిజు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో సమావేశాల నిర్వహణకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించనుంది.

# నీ జేజమ్మ తరం కాదు!

**మొదటి పేజీ తరువాయి**

విడుదల చేశారా? వరదల్లో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించారా? మందిని తొక్కడం మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగినందుకు ప్రైవేట్ కాలేజీలపై దాడులు చేస్తారా? 3,600 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పాడు.. బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డి? నేను సవాల్ విసురుతున్న. 8,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. కరోనా వచ్చినా కష్టం వచ్చినా 2,508 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కేసీఆర్ ప్రభుత్వం చెల్లించింది. ఈ రెండేండ్లు రెండు రూపాయలు కూడా ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించింది బీఆర్ఎస్ పార్టీ. పోయిన నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద కాంట్రాక్టర్లకు విడుదల చేసిన బిల్లులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. హర్యానా, మహారాష్ట్ర, బీహార్ ఎన్నికల ముందు పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులను ఈ ప్రభుత్వం విడుదల చేసింది. పిల్లల చదువులు ముఖ్యమా? లేక కాంట్రాక్టర్ల కమిషన్ల ముఖ్యమా? ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. ప్రభుత్వ ఉద్యోగులను బ్లాక్‌మెయిల్ చేసి భయపెడుతున్నారు' అని పేర్కొన్నారు.



# శాంసంగ్ ఫోన్లు హ్యాకయ్యే ప్రమాదం!

**పాలోఆల్టో నెట్‌వర్క్ హెచ్చరిక**

సైబర్ నేరగాళ్ల కొత్త పన్నాగం శాంసంగ్ ఫోన్ యూజర్లను లక్ష్యంగా చేసుకుంది. గుర్తు తెలియని వాట్సాప్ ఖాతాల నుంచి వచ్చే చిత్రాలను ఇప్పుడు జాగ్రత్తగా చూడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వాటిని క్లిక్ చేయగానే 'ల్యాండ్‌ఫాల్' అనే ప్రమాదకరమైన స్పైవేర్ మన ఫోన్‌లోకి చొరబడుతోంది. ఈ మాల్వేర్ శాంసంగ్ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న లోపాన్ని దుర్వినియోగం చేసుకుంటూ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలిస్తోంది. అమెరికాకు చెందిన 'పాలోఆల్టో నెట్‌వర్క్' సంస్థ ఈ విషయాన్ని తాజాగా బయటపెట్టింది. ఈ స్పైవేర్ ఫోన్‌లోకి ప్రవేశించిన తర్వాత నిజమైన గూఢచారి మాదిరిగా ప్రవర్తిస్తుంది. అది కాల్స్‌పై నిఘా పెడుతుంది, లొకేషన్‌ను ట్రాక్ చేస్తుంది, కాంటాక్ట్‌లను పర్యవేక్షిస్తుంది. ముఖ్యంగా ఇరాన్, ఇరాక్, మొరాకో, తుర్కియే దేశాల్లోని గెలాక్సీ ఎస్22, ఎస్23, ఎస్24, జెడ్ ఫోల్డ్ 4, జెడ్ ఫ్లిప్ 4యూజర్లను ఈ దాడికి గురి చేసినట్లు గుర్తించారు. పాలోఆల్టో నెట్‌వర్క్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ స్పైవేర్ 2024 నుంచే చురుకుగా పనిచేస్తోంది. శాంసంగ్‌కు సెప్టెంబర్ 2024లో సమాచారం ఇచ్చినా, సంస్థ ఏప్రిల్ 2025లో మాత్రమే తగిన చర్యలు ప్రారంభించింది. దాంతో దాదాపు ఆరు నెలల పాటు హ్యాకర్లు లక్ష్యంగా చేసిన ఫోన్ల నుంచి సమాచారాన్ని సేకరించగలిగారని వెల్లడించింది. ప్రస్తుతం శాంసంగ్ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న ఆ లోపం సరిచేయబడిందని కంపెనీ ప్రకటించింది. అయితే గుర్తు తెలియని వాట్సాప్ ఖాతాల నుంచి వచ్చే చిత్రాలు లేదా ఫైల్స్‌ను తెరవడంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## డిజిటల్ గోల్డ్ కొంటున్నారా.. జాగ్రత్త!

**కొనుగోలుదారులకు సెబీ అలర్ట్**

డిజిటల్ గోల్డ్ కొనుగోలుదారులకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక సూచన చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే బంగారం ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్వెస్టర్లకు సూచించింది. బంగారంపై పెట్టుబడుల కోసం ఇటీవలి కాలంలో చాలామంది డిజిటల్ గోల్డ్‌పై ఆధారపడుతున్నారు. తమ మొబైల్ ఫోన్ ద్వారా కొనుగోలు చేసే అవకాశం ఉండటంతో ఈ తరహా కొనుగోళ్లకు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో సెబీ కీలక ప్రకటన చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కొనుగోలు చేయడం వల్ల కొన్ని సందర్భాలలో ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఒక ప్రకటన విడుదల చేసింది. కొన్ని డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు పెట్టుబడిదారులకు డిజిటల్ గోల్డ్ లేదా ఈ-గోల్డ్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, భౌతిక బంగారంలో పెట్టుబడికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ గోల్డ్ ప్రాచుర్యం పొందిందని, అటువంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు సెబీ నియంత్రణ పరిధిలోకి రావని తెలిపింది. ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కానీ కావని, కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదని స్పష్టం చేసింది. అవి పూర్తిగా సెబీ వెలుపల పనిచేస్తాయని అన్నారు. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోకి పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవీ వర్తించవని తన ప్రకటనలో తెలిపింది.






# 300 క్వింటాళ్ల పత్తి బుగ్గి

**మొదటి పేజీ తరువాయి**

పత్తి పంట సాగు చేశాడు. గత కొన్నిరోజులుగా పత్తి తీసే పనులు జరుగుతున్నాయి. ఇంటికి తీసుకొచ్చిన పత్తిలో తడిని ఆరబెట్టేందుకు ఓ ఖాళీ స్థలంలో టార్పాలిన్లు వేశారు. అయితే శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. కొన్ని క్షణాల్లోనే పత్తి మొత్తం కాలిపోయింది. ఇది గమనించిన ఐలయ్య, అతని కుటుంబ సభ్యులు మంటలు ఆర్పేందుకు యత్నించారు. అయినా కూడా సాధ్యం కాలేదు. సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేశారు. అయితే అప్పటికే 300 క్వింటాళ్ల పత్తి కాలిపోయినట్లు బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. నెలల పాటు పడ్డ కష్టం ఒక్కసారిగా బుడిదపాలు కావడంతో తీవ్ర ఆవేదన చెందారు.

# పొలంలో 2000 కోళ్లు

**మొదటి పేజీ తరువాయి**

పరుగులు పెట్టారు. ఎవరో కోళ్లను వదిలిపెట్టారని తెలిసిన గ్రామవాసులంతా వేటగాళ్లుగా మారారు. చాకచక్యంగా కోళ్లను పట్టుకున్నారు. ఒక్కొక్కరు 2-3 కోళ్లతో సంతృప్తి చెందగా ..కొందరు పదుల సంఖ్యలో తీసుకువెళ్లారు. దొరికిన కోళ్లను దొరికినట్లుగా తీసుకెళ్లి పండగ చేసుకున్నారు కానీ ఎందుకు వదిలేశారన్నది మాత్రం ఎవరికీ తెలియదు. సాధారణంగా ఫారం కోళ్ల ధరలు కేజీ 250 ఉంటే.. నాటుకోళ్ల ధరలు కేజీకి 800 పైనే ఉంటాయి. మంచి రకానికి చెందినవి అయితే ఇంకా ఎక్కువ రేటు ఉంటాయి. అలాంటిది వ్యాపారులు రెండు వేల కోళ్లను అలా ఊరికే విడిచి పెట్టడం చిన్న విషయం కాదు. కొన్ని లక్షల రూపాయల విలువ ఉంటుంది. ఎంతో కష్టపడి వాటిని పెంచి ఉంటారు. ఎందుకు అలా వదిలి పెట్టారన్నది ఎవరూ తెలుసుకోలేదు. కోళ్లను విడిచిపెట్టడం అంటే.. వ్యాన్‌లో తీసుకెళ్తూంటే పొరపాటున తలుపు విడిపోయి బయటపడి ఉండాలి. అలా పడి ఉంటే.. వెళ్లే వాళ్లకు తెలుస్తుంది. వాటిని పట్టుకునేందుకు ప్రయత్నించేవారు. కానీ అలాంటి వారు ఎవరూ రాలేదు. తమ కోళ్లే అని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదు. అంటే వాటిని ఉద్దేశపూర్వకంగా ఎవరో వదిలి పెట్టి ఉంటారు. లక్షలు విలువైన కోళ్లను అలా ఊరికే వదిలేశారంటే ఖచ్చితంగా ఏదో కారణం ఉండి ఉంటుందని చెప్పాల్సిన పని లేదని అంటున్నారు. సాధారణంగా కోళ్లకు అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. వాటిని అమ్మకుండా.. ఇలా వదిలేసిపోయి ఉంటారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పోలీసులు కోళ్ల లోడుతో వచ్చిన లారీలు, వాహనాల గురించి ఆరా తీస్తున్నారు.

# ప్రజలకు ఆర్జేడీ రివాల్వర్లు

**మొదటి పేజీ తరువాయి**

కావాలా? మన పిల్లలను చెడ్డవాళ్లుగా చేయాలనుకునేవారిని మనం గెలిపిస్తామా? కాంగ్రెస్, ఆర్జేడీకి పరిశ్రమలకు సంబంధించి ఏ,బీ,సీ,డీ లు కూడా తెలియవు. కానీ పరిశ్రమలను మాత్రం ఎలా మూసివేయాలో తెలుసు. జంగిల్ రాజా 15 ఏళ్ల పాలనలో బీహార్‌లో పెద్ద ఆస్పత్రి గానీ.. వైద్య కళాశాల కానీ ఏర్పాటు చేయలేదు. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే కూటమి వచ్చాకే ఇక్కడి ప్రజలకు నమ్మకం వచ్చింది. పెట్టుబడిదారులు బీహార్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను నిందించిన వాళ్లను ఎన్నికల్లో శిక్షించాలి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

## రేవంత్ తాత దిగొచ్చినా..! వాళ్లను ఎవరూ కాపాడలేరు

**మొదటి పేజీ తరువాయి**

సత్తా ఏంటో. ఇవాళ అధికారం ఉందని ఎగిరెగిరి పడుతున్నారు. 14వ తారీఖు నాడు దిమ్మ తిరుగతది కాంగ్రెసోళ్లకు' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తినే ఆరు గ్యారెంటీలు అమలవుతాయి. కాంగ్రెస్ పార్టీ ఓడిపోతున్నట్లు సర్వేలో డౌన్ కాగానే అజారుద్దీన్‌ను మంత్రిని చేసిండు.. సినిమా వాళ్ల వద్దకు పోయిండు.. సీఎం, మంత్రులు గల్లీగల్లీలు తిరుగుతున్నారు. ఓడిపోతామన్న భయంతో ఇన్ని పనులు చేసినోడు ఓడగొడితే సచ్చుకుంటూ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాడు కదా..? ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడగొడితేనే తులం బంగారం, పెన్షన్లు వస్తాయి. ఒకవేళ కాంగ్రెస్‌కు ఓటేస్తే.. నేను ఏం ఇవ్వకపోయినా నాకే గుద్దుతున్నరు ఎందుకు ఇయ్యాలే అని అనుకుంటడు రేవంత్ రెడ్డి. మోసం చేసినా కూడా అమాయకులైన ప్రజలు మళ్లీ నాకు ఓటేస్తున్నారు అని పథకాలు అమలు చేయడు రేవంత్ రెడ్డి. కాబట్టి జూబ్లీహిల్స్ ప్రజలు కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాల'ని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# నైరాశ్యంలో రేవంత్

## అందుకే నన్ను దూషిస్తున్నాడు.. కేసీఆర్ ఫోన్ చేసి సంయమనంతో ఉండాలన్నారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను దూషించినప్పుడు, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫోన్ చేసి, నువ్వు టెంప్ట్ కావొద్దని సూచించారు, దీంతో తాను ఏమీ అనలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఓఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన ఒక సభలో రేవంత్ రెడ్డి తనను తీవ్రంగా దూషించారని, అది చూసిన కేసీఆర్ వెంటనే ఫోన్ చేసి మాట్లాడారని కేటీఆర్ చెప్పారు. రేవంత్ రెడ్డి తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో నిరాశలో ఉన్నందువల్ల అలా మాట్లాడుతున్నారని కేసీఆర్ తనకు చెప్పారని ఆయన అన్నారు. అందుకే, తాను కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించవద్దని కేసీఆర్ సూచించారని కేటీఆర్ తెలిపారు. సంయమనంతో వ్యవహరించాలని కేసీఆర్ సలహా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తనను దూషించినందుకు మరుసటి రోజు తాను కూడా ఘాటుగా మాట్లాడాలనుకున్నానని, కానీ కేసీఆర్ సూచనతో సంయమనం పాటించానని కేటీఆర్ అన్నారు. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీల అధ్యక్షులు తమ పార్టీ నేతలను నియంత్రించాలని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తనను కేసీఆర్ నియంత్రించినట్లుగానే, కాంగ్రెస్ పార్టీలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీలో రామచంద్ర రావు తమ పార్టీ నేతలను నియంత్రించాలని ఆయన అన్నారు. ఇలాంటి ధోరణుల వల్ల ప్రజలు రాజకీయ నాయకులను అసహ్యించుకునే పరిస్థితి వస్తుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సంప్రదాయానికి తమ పార్టీ తరఫున పునాది వేస్తామని ఆయన అన్నారు. తనను విమర్శిస్తే సహిస్తానని, కానీ కేసీఆర్‌ను విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నాను. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి తర్వాతైనా తెలంగాణలో మంచి పాలన అందించాలని ఆశిస్తున్నాను. ఆయన నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు.



# రేవంత్‌లో ఓటమి భయం

**బీజేపీ ఎంపీ లక్ష్మణ్**



హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, అందుకే బీజేపీపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై నిందలు వేస్తారా అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అంటూ బీహార్‌లో మీ మిత్రుడు తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారని, ఏడు కోట్ల మంది ఉన్న ఆ రాష్ట్రంలో ఆ హామీ సాధ్యమేనా అని ఆయన నిలదీశారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రజలకు ఇచ్చే బహుమతి ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చెట్టాపట్టాలు వేసుకుని అధికారాన్ని పంచుకున్నాయని ఆయన ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. పాముకు పాలు పోసి పెంచినట్లు పాతబస్తీలో మజ్లిస్ పార్టీకి అవకాశమిస్తే ఈరోజు విషనాగులా తయారైందని ఆయన విమర్శించారు.

# బెంజ్‌కు కాదు..

# గంజికే కనెక్ట్ అయ్యా: జగ్గారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): బెంజ్ కారులో తిరిగే స్తోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.


# జూబ్లీహిల్స్‌లో 144 సెక్షన్

**ఈ నెల 9 నుంచి 11 సాయంత్రం వరకు .. హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు**

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# రేవంత్‌లో భయం మొదలైంది

## బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి.. మానసిక స్థితి దెబ్బతిన్నట్లు ఉందని ఎద్దేవా



హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల అనంతరం తన పదవికి గండం పొంచి ఉందనే భయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మానసిక స్థితి దెబ్బతిన్నట్లుందని అందుకే సందర్భం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిని చూసి సిగ్గే సిగ్గుపడేలా ఉందని వ్యాఖ్యానించారు. నగరంలో నిఘా పెట్టేందుకు కేసీఆర్ కమాండ్ కంట్రోల్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి అదే కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని తమపై నిఘా పెడుతున్నారని మండిపడ్డారు. ప్రగతిభవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు, కమాండ్ కంట్రోల్, సచివాలయం అంశాలపై కమిషన్ వేయవచ్చు కదా అని ప్రశ్నించారు. ప్రగతి భవన్‌లో ఎన్ని గదులు ఉన్నాయో చూడటానికి రావాలని సూచించారు. హైదరాబాద్ అభివృద్ధి అజెండా పైనే జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేయబోతున్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. దేశంలో ఎవరూ తిట్టని విధంగా వైఎస్‌ను, సోనియా గాంధీని రేవంత్ రెడ్డే తిట్టారని ఆరోపించారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలను ఎన్ని రోజులు భయపెడతారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి చేసే తప్పులను చరిత్ర క్షమించదని అన్నారు. రేవంత్ రెడ్డి తన నోటి దురుసుతనం కారణంగా బీహార్ నుంచి వెళ్లగొట్టే పరిస్థితి తెచ్చుకున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డిని కాదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిలిపించుకున్నారని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరు పదవుల్లో ఉన్నారు కాబట్టే వారిని బ్యాడ్ బ్రదర్స్ అని కేటీఆర్ అన్నారని వ్యాఖ్యానించారు. వారిద్దరూ మోదీ శిష్యులేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, హైదరాబాద్ అభివృద్ధి బాధ్యతను రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలని సూచించారు. మాగంటి గోపీనాథ్ తల్లితో ఎవరు మాట్లాడిస్తున్నారో తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతో చేసే పనుల్లో ఇదీ ఒకటని విమర్శించారు. రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తులో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక డ్రగ్స్ సంబంధిత నేరాలు ఎక్కువయ్యాయని అన్నారు. పోలీసు కమిషనర్లే నేరాల రేటు పెరిగిందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి భాషతో తెలంగాణ పరువు పోతోందని, ఇప్పటికైనా ఆయన తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు.



# రాష్ట్రపతితో కలిసి ఆఫ్రికా పర్యటనకు డీకే అరుణ

న్యూఢిల్లీ/హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్–ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రైళ్ల దొంగ అరెస్టు

**నిందితుడి నుంచి 8 తులాల బంగారం, నగదు స్వాధీనం**

**ఇప్పటివరకు 62 కేసుల్లో నిందితుడిగా తానేదార్ సింగ్**




వికారాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): రైళ్లలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని దశాబ్దాలుగా చోరీలకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ నేరగాడు తానేదార్ సింగ్‌ను సికింద్రాబాద్ జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 8 తులాల బంగారం, రూ. 3 వేల నగదు, ఒక కత్తి, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను రైల్వే ఎస్పీ చందన దీప్తి శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్‌కు చెందిన తానేదార్ సింగ్ మూడో తరగతి వరకే చదువుకున్నాడు. 2004లో పూణె రైల్వే స్టేషన్‌లో చిన్న చిన్న పనులు చేస్తూనే జేబు దొంగతనాలు మొదలుపెట్టాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో పూర్తిస్థాయి నేరగాడిగా మారాడు. వికారాబాద్‌లో నివాసం ఏర్పరుచుకుని, రాజస్థాన్‌కు చెందిన గుడ్డి దేవిని పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తానేదార్ చేసే నేరాలకు అతని భార్య కూడా సహకరించేదని పోలీసులు తెలిపారు. తానేదార్ సింగ్ నేర చరిత్ర చాలా పెద్దది. 2007లో వికారాబాద్‌లో, ఆ తర్వాత 2012లో మహారాష్ట్రలో పలు కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లాడు. జైలు నుంచి బయటకు వచ్చాక 2014లో ఇద్దరు అనుచరులతో కలిసి ఒక గ్యాంగ్ ను ఏర్పాటు చేసి తుపాకీతో బెదిరిస్తూ రైళ్లలో దోపిడీలకు పాల్పడ్డాడు. 2019లో జీఆర్పీ పోలీసులు పట్టుకోబోగా, వారిపై బ్లేడ్‌తో దాడి చేసి తప్పించుకున్నాడు. 2021లో మహబూబ్‌నగర్ పోలీసుల కస్టడీ నుంచి కూడా పరారయ్యాడు. భార్యతో కలిసి గంజాయి సరఫరా చేస్తూ కూడా ఒకసారి పట్టుబడ్డాడు. నిందితుడు భరత్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఉన్నాడన్న కచ్చితమైన సమాచారంతో పోలీసులు గురువారం అతడిని పట్టుకున్నారు. తానేదార్ సింగ్‌పై ఇప్పటివరకు మొత్తం 62 కేసులు ఉన్నాయని, ప్రయాణికులను బెదిరించిన ఘటనల్లో 13 కేసులు నమోదయ్యాయని ఎస్పీ చందన దీప్తి వివరించారు.

# రేవంత్‌ది వీధి రౌడీ భాష

**కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు**



హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

# రేవంత్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి కాంగ్రెస్ అగ్రనేతల వరకు పలువురు జాతీయ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందనల సందడి నెలకొంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ స్వయంగా రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఆయనకు విషెస్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమిళనాడు సీఎం స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల, మెగాస్టార్ చిరంజీవి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు సీఎం రేవంత్‌కు విషెస్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. నవంబర్ 11న సెలవు

జూబ్లీహిల్స్/హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. పోలింగ్ జరగనున్న నవంబర్ 11వ తేదీన నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు, పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆమె అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, అంటే నవంబర్ 10వ తేదీన, కేవలం పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన పాఠశాలలు, కార్యాలయాలకు మాత్రమే సెలవు వర్తిస్తుందని స్పష్టం చేశారు. అయితే, పోలింగ్ రోజైన నవంబర్ 11న నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని సంస్థలకు తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఇక ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనున్న నవంబర్ 14వ తేదీన, కౌంటింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన ప్రదేశాలకు మాత్రమే సెలవు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సెలవు దినాల్లో పనిచేసే అర్హులైన ఉద్యోగులకు పెయిడ్ హాలిడే (జీతంతో కూడిన సెలవు) మంజూరు చేయాలని యాజమాన్యాలను ఆదేశించారు. ఉప ఎన్నిక ప్రక్రియ సజావుగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లు

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ**



జూబ్లీహిల్స్/హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

# వణికిస్తున్న చలి.. 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): తెలంగాణలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు తెరపడింది. ఇకపై రాష్ట్ర ప్రజలను చలి వణికించనుంది. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం వెల్లడించింది. రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9 నుంచి 14 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలోని 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 నుంచి 14 డిగ్రీల మధ్య నమోదవుతాయని అధికారులు అంచనా వేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండనుంది. ఈ ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం ప్రారంభమైంది. శనివారం ఆదిలాబాద్ జిల్లా బేలలో అత్యల్పంగా 14.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. శనివారం రాత్రి నుంచే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా, రేపటి నుంచి చలి ప్రభావం మరింత స్పష్టంగా కనిపించనుందని వాతావరణ శాఖ వివరించింది.

# ఆస్తి కోసం మామకు నిప్పు

**వికారాబాద్ లో ఘోరం**




వికారాబాద్, నవంబర్ 8 (ఈవార్తలు): వికారాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి కోసం ఓ అల్లుడు ఘోరానికి పాల్పడ్డాడు. పిల్లనిచ్చిన మామపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘోరానికి బాధితుడి కూతురు కూడా సహకరించడం గమనార్హం. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని యాలాల మండలంలోని బెన్నూరు గ్రామానికి చెందిన కమ్మరి కృష్ణ కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. కష్టపడి రెండెకరాల పొలం సంపాదించుకోవడంతో పాటు బెన్నూరులో ఇల్లుకట్టుకున్నాడు. కుమార్తె అనితను గుల్బర్గా జిల్లాలోని చిత్తాపూర్ కు చెందిన అర్జున్ పవార్ కు ఇచ్చి వివాహం చేశాడు. ఈ క్రమంలో మామ కృష్ణ ఆస్తిపై కన్నేసిన అర్జున్.. కొంతకాలంగా ఆస్తి తనకు రాసివ్వాలని గొడవపడుతున్నాడు. గురువారం ఇదే విషయమై మరోసారి కృష్ణతో గొడవపడ్డ అర్జున్.. తీవ్ర ఆగ్రహానికి గురై మామపై పెట్రోల్ కుమ్మరించి నిప్పంటించాడు. అక్కడే ఉన్న అనిత ఈ దారుణాన్ని ఆపే ప్రయత్నం చేయలేదు. పైపెచ్చు కన్నతండ్రిని చంపడానికి భర్తకు సహకరించింది. ఒంటికి నిప్పంటుకోవడంతో కృష్ణ కేకలు వేయగా చుట్టుపక్కల వాళ్లు వచ్చి మంటలు ఆర్పారు. చికిత్స కోసం తాండూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు.



జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

- మల్యాల, నవంబర్ 8 (ఈవార్తలు)



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

- జగిత్యాల టౌన్, నవంబర్ 8 (ఈవార్తలు)



## లోన్ కట్టలేదని వృద్ధులను రోడ్డున పడేశారు!

వేములవాడ రూరల్, నవంబర్ 8 (ఈవార్తలు): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మల్లారం (రాజనగర్)లో వృద్ధ దంపతులను రోడ్డున పడేసిన ఘటన చోటుచేసుకుంది. వృద్ధ దంపతుల కొడుకు లోన్ తీసుకొని చెల్లించకపోవడంతో, ఇంటిని ఖాళీ చేయించిన ఓ ప్రైవేట్ కంపెనీ నిర్వాహకులు.. సామానుతో సహా వృద్ధ దంపతులను రోడ్డు మీదికి ఈడ్చేశారు. అనంతరం ఇంటికి తాళం వేసుకొని వెళ్లిపోయారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



## ఒకే మొక్కకు మూడు కూరగాయలు

జగ్గయ్యపేట, నవంబర్ 8 (ఈవార్తలు): సాధారణంగా ఒక చెట్టుకు ఒకే రకమైన కాయలు కాయడం ప్రకృతి ధర్మం. కానీ, దానికి విరుద్ధంగా ఒకే మొక్కకు మూడు రకాల కాయలు కాస్తే ఎలా ఉంటుంది? సరిగ్గా అలాంటి అరుదైన, ఆశ్చర్యకరమైన ఘటనే ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఓ రైతు సాగుచేసిన మిరప చెట్లకు మిరపకాయలతో పాటు వంకాయలు, టమాటాలు కూడా కాయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడుకు చెందిన రైతు ముత్యాల రజిత రమేశ్ తన పొలంలో మిరప తోటను సాగు చేస్తున్నారు. అయితే, తన తోటలోని రెండు మిరప మొక్కలకు మిరపకాయలతో పాటు వంకాయలు, టమాటాలు కూడా కాయడం చూసి ఆయన ఆశ్చర్యపోయారు. ఈ వింత విషయం చుట్టుపక్కల గ్రామాలకు తెలియడంతో, ఈ అరుదైన మొక్కలను చూసేందుకు జనం ఆయన పొలానికి తరలివస్తున్నారు. కొంతమంది దీన్ని వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ వార్త వైరల్‌గా మారింది. ఈ వింత మొక్కను చూసిన వారు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. కొందరు దీన్ని దైవ మహత్యంగా భావిస్తుంటే, మరికొందరు దీని వెనుక ఏదో శాస్త్రీయ కారణం ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ వింత మొక్కపై జగ్గయ్యపేట డివిజన్ ఉద్యానశాఖాధికారి బాలాజీ స్పందించారు. ఒకే మొక్కకు మూడు రకాల కాయలు కాయడం వెనుక జన్యుపరమైన మార్పులు కారణమై ఉండొచ్చని ఆయన వివరించారు. "మిరప, టమాటా, వంగ.. ఈ మూడు 'సొలనేసి' అనే ఒకే వృక్ష కుటుంబానికి చెందినవి. అందువల్ల కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇలాంటి మార్పులు సంభవించే అవకాశం ఉంది" అని ఆయన తెలిపారు. కారణం ఏదైనప్పటికీ, ఈ వింత మొక్క మాత్రం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. వ్యవసాయ అధికారులు కూడా ఈ మొక్కను పరిశీలిస్తున్నారు.

# ఐఫోన్ భాగాల తయారీ కేంద్రంగా కుప్పం

**రూ.586 కోట్ల పెట్టుబడితో హిందాల్కో పరిశ్రమ ఏర్పాటు**

**చంద్రబాబు, లోకేశ్ కృషితోనే ఇది సాధ్యమైందన్న అనురాధ**



కుప్పం, నవంబర్ 8 (ఈవార్తలు): ప్రపంచ ప్రఖ్యాత యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని, అందుకు కుప్పం నియోజకవర్గం గేట్‌వేగా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తున్నాయని ఆమె కొనియాడారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అనురాధ అభివర్ణించారు. అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇకపై కుప్పం నుంచే సరఫరా అవుతుందని ఆమె ప్రకటించారు. ఇందుకోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 613 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించడంతో పాటు, లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి వంటి అనుబంధ రంగాల్లో వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ పరిణామంతో ఆంధ్రప్రదేశ్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో భాగమైందని, దానికి కుప్పం ప్రవేశ ద్వారంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ గత 16 నెలలుగా దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. ఆయన అవిశ్రాంత కృషితో ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించగలిగారని చెప్పారు.

### జగన్ పై తీవ్ర విమర్శలు

జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని అనురాధ తీవ్రంగా విమర్శించారు. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, కనీసం రాజధాని కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, గంజాయి, కిడ్నాప్‌లు, అత్యాచారాలతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తుంటే, జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు. తన సొంత పరిశ్రమలైన నకిలీ మద్యం, అక్రమ మైనింగ్ దందాలు మూతపడతాయనే భయంతోనే జగన్ ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ హయాంలో పీపీఏలు రద్దు చేయడం వల్ల ప్రజల సొమ్ము రూ.10,000 కోట్లు జరిమానాగా కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. వైసీపీ నేతలు ఎన్ని గిమ్మిక్కులు చేసినా, కుట్రలు పన్నినా రాష్ట్రాభివృద్ధిని ఆపలేరన్నారు. రాష్ట్రాన్ని కాపాడేది, జగన్ కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టేది చంద్రబాబు నాయుడేనని ఆమె స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమను తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎవ్వరినీ వదిలిపెట్టను

**పోలీసులను హెచ్చరించిన విడదల రజిని**

**తనపై టీడీపీ, పోలీసులు కుట్ర పన్నారని ఆరోపణ**



చిలకలూరిపేట, నవంబర్ 8 (ఈవార్తలు): వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని.. చిలకలూరిపేట టీడీపీ నేతలు, స్థానిక పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు కట్టుకథలు అల్లి, తన సిబ్బందిపై అక్రమంగా చీటింగ్ కేసు నమోదు చేశారని ఆమె ఆరోపించారు. ఈ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. శ్రీ గణేశ్ చౌదరి అనే వ్యక్తి తమ అనుచరుడంటూ పోలీసులు కేసు నమోదు చేశారని, కానీ అతను టీడీపీ మద్దతుదారుడని రజని స్పష్టం చేశారు. దర్శి టీడీపీ అభ్యర్థి తరఫున శ్రీ గణేశ్ ప్రచారం చేస్తున్న ఫోటోలను ఆమె మీడియాకు చూపించారు. అంతేకాకుండా, 10 సంవత్సరాల క్రితం పత్తిపాటి పుల్లారావు అనుచరుడినని చెప్పి శ్రీ గణేశ్ ఉద్యోగాల పేరుతో మోసం చేశాడని బాధితులు లోకేశ్ కు ఇచ్చిన ఫిర్యాదు పత్రాలను కూడా ఆమె ప్రస్తావించారు. ఈ పత్రాల్లో ఎక్కడా తమ పేరు లేకపోయినా, ఇప్పుడు కావాలనే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ఈ కేసులో పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఓ డీఎస్పీ పచ్చ చొక్కా వేసుకుని పనిచేస్తున్నారని, కనీస విచారణ లేకుండానే తమపై కేసులు బనాయించారని మండిపడ్డారు. నియోజకవర్గంలో రేషన్, గ్రావెల్ మాఫియా, పేకాట వంటి అక్రమాలను వదిలేసి, కేవలం వైసీపీ శ్రేణులనే లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. ఈ అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తానని రజని హెచ్చరించారు. సంబంధిత డీఎస్పీపై పరువు నష్టం దావా వేస్తానని, మానవ హక్కుల కమిషన్‌ను, జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. తప్పుడు కేసులు పెడుతున్న అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి చర్యలన్నీ రికార్డ్ అవుతున్నాయని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ఇప్పటికే తనపై 7 కేసులు ఉన్నా ధైర్యంగా నిలబడ్డానని గుర్తుచేశారు. జగన్ ఆశీస్సులతో చిలకలూరిపేట నుంచే మళ్లీ పోటీ చేసి గెలుస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మహిళా రాజకీయ నాయకురాలిగా తన ఎదుగుదలను ఓర్వలేకే ఈ దాడులు చేస్తున్నారని విడదల రజని పేర్కొన్నారు.

## కొదురుపాక వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బోయిన్‌పల్లి, నవంబర్ 8 (ఈవార్తలు): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం కొదురుపాక వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. శనివారం రాత్రి ప్యాసింజర్ ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో వేములవాడ గ్రామీణ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన మిడుదుల దేవయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దేవయ్య జగ్గరావుపల్లిలో ఉన్న తన కుమార్తె ఇంటి వద్ద జరిగిన శుభకార్యంలో పాల్గొని వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పలువురికి గాయాలు కావడంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## మంచాల నా మిత్రుడే..కానీ!

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల టౌన్, నవంబర్ 8 (ఈవార్తలు): జగిత్యాల నడిబొడ్డున ఉన్న రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు. ఆ భూమితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. 'మంచాల కృష్ణ నా మిత్రుడు కావచ్చు, కానీ అందరూ నా మిత్రులే. 75 సంవత్సరాల క్రితం జరిగిన విషయాన్ని లాగి నాపై బురద చల్లడం సరికాదు' అని అన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, బీజేపీ నేత భోగ శ్రావణి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. 'శ్రావణి చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడే మంచాల కాంప్లెక్స్ ప్రారంభోత్సవం జరిగింది. ఎంపీ ఎన్నికల్లో జీవన్ రెడ్డి స్వయంగా మంచాల కృష్ణ ఇంటికి వెళ్లి శాలువా కప్పించుకోలేదా?' అని కౌంటర్ ఇచ్చారు. జగిత్యాల ప్రజలు చైతన్యవంతులని, నిజం తెలుసుకొని రెండోసారి ప్రజలే తనను ఎమ్మెల్యేగా గెలిపించారని పేర్కొన్నారు.

## ఫేక్ ప్రచారంపై జాగ్రత్తగా ఉండాలి

**వారానికోసారి 'ప్రజా వేదిక' నిర్వహించాలి.. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు**

అమరావతి, నవంబర్ 8 (ఈవార్తలు): వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ కార్యాలయ విభాగాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం, మొంథా తుపాను సహాయక చర్యలపై వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తుపాను సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలిస్తే, జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని నేతలకు హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి వారంలో ఒక రోజు కచ్చితంగా 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. ఇటీవల ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్లను పక్కనపెట్టి, వైసీపీ నుంచి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చంద్రబాబు హెచ్చరించారు. ఇది సరైన పద్ధతి కాదని, పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న వారిని కలుపుకొనిపోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద పూర్తి సమాచారం ఉందని, ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంతో పాటు పింఛన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుని పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులు, ట్రస్ట్ బోర్డు కమిటీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించారు.

## అమెరికాలో బాపట్ల జిల్లా విద్యార్థిని మృతి

బాపట్ల, నవంబర్ 8 (ఈవార్తలు): ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగు విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషాద ఘటన బాపట్ల జిల్లా కారంచేడులో తీవ్ర శోకాన్ని నింపింది. గ్రామానికి చెందిన యార్లగడ్డ రాజ్యలక్ష్మి (23) అమెరికాలో కన్నుమూసింది. వివరాల్లోకి వెళితే, యార్లగడ్డ రాజ్యలక్ష్మి అమెరికాలోని ప్రఖ్యాత టెక్సాస్ ఏ అండ్ ఎమ్ యూనివర్సిటీలో ఇటీవల తన ఎంఎస్ విద్యను పూర్తి చేశారు. ఉన్నత భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉన్న ఆమె, అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం. ఈ వార్త తెలియగానే కారంచేడులోని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఉజ్వల భవిష్యత్తుతో తిరిగి వస్తుందనుకున్న కుమార్తె అకాల మరణంతో తల్లిదండ్రులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. రాజ్యలక్ష్మి మృతి పట్ల పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. కారంచేడు గ్రామంలో ఈ ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఒకేరోజు 7 పరిశ్రమలకు శంకుస్థాపన

కుప్పం, నవంబర్ 8 (ఈవార్తలు): ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

## ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు 4 లక్షలు

అమరావతి, నవంబర్ 8 (ఈవార్తలు): ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుందని భావిస్తున్నారు.

## వయ్యారి చిత్రం






# ఎక్కడ విన్నా చికిరి చికిరియే..!

ఇప్పుడు చికిరి చికిరి సాంగ్ మార్మోగిపోతోంది. రామ్ చరణ్ పెద్ది సినిమాలో నుంచి నిన్న మేకర్స్ తొలి సింగిల్ చికిరి చికిరి రిలీజ్ చేశారు. రిలీజ్ అయిన నుంచి అందరి నోళ్లల్లో ఈ పాట నానుతుంది. క్యాచీ గా ఉన్న ఈ పదాన్ని సంగీత దర్శకుడు ఏ ఆర్ రెహమాన్ హుక్ గా పెట్టి అద్భుతంగా కంపోజ్ చేశారు. తెలుగులోనే కాదు, మిగతా భాషల్లోనూ ఈ పాటకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే పాట హిట్ అవ్వడానికి లిరిక్స్ ఒకెత్తైతే.. రామ్ చరణ్ గ్రేస్ ఇందుకు మరో కారణం. ఆయన మేనరిజం, డ్యాన్స్ స్టెప్పులు, స్క్రీన్ ప్రజెన్స్ ఇవన్నీ పాటను హైలైట్ గా నిలిపాయి. చెర్రీ క్యాజువల్ ఔట్ ఫిట్, రగ్గ్ డ్ గడ్డం, స్టైలిష్ హెయిర్, రూరల్ బ్యాక్ డ్రాప్ యువకుడిగాలా చూపించడంలో టెక్నిషియన్లు సక్సెస్ అయ్యారు. ఇవన్నీ పాటకు ప్రత్యేకంగా నిలిచాయి. అలాగే చికిరి అనేది పల్లెటూర్లలో అమ్మాయిలను ముద్దుగా పిలిచేందుకు వాడే పదం అని డైరెక్టర్ బుచ్చిబాబు చెప్పారు. అందుకే అన్ని భాషల్లో ఈ పాటకు చికిరి అనే టైటిల్ ఉంచారు. దీంతో అన్ని భాషల ప్రేక్షకులకు ఈ పదం నేటివిటీలాగా అనిపించింది. దీనికి తోడు హీరోయిన్ జాన్వీ కపూర్ కు ఎక్స్ పోజింగా కాకుండా ట్రెడిషనల్ ఔట్ ఫిట్ లో చూపించారు. అలా లిరిక్స్, మ్యూజిక్, రామ్ చరణ్ డ్యాన్స్, సినిమాటోగ్రఫీ, కంపోజింగ్ ఇలా అన్ని కలిపి పాటను అత్యుత్తంగా నిలిపాయి.



## రవికిషన్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

రేసు గుర్రం చిత్రంలో తనదైన అద్భుత నటనతో అలరించిన బాలీవుడ్ నటుడు రవికిషన్ రాజకీయాల్లోను చురుగ్గా ఉన్న సంగతి తెలిసిందే. బీజేపీ ఎంపీగా ఆయన ప్రజా జీవితంలో సేవాకార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆయనకు పంజాబీ డాన్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు కాల్ రావడం సంచలనమైంది. రవికిషన్ ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. మేం అతడిని చూసుకుంటాం! అంటూ హత్యా బెదిరింపును ఎదుర్కొన్నాడు. కాల్ చేసిన వ్యక్తులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కి చెందిన వాళ్లమని చెప్పుకున్నట్టు తెలిసింది. రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తార్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ఎంపీ జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్ ఫోన్‌కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. ఈసారి మోడీ – యోగి ఇద్దరూ వెళ్లిపోతారు! అని బెదిరిస్తూ, ఎంపీ రవి కిషన్‌ను %–%జాగ్రత్తగా చూసుకుంటా%–%నని సదరు గ్యాంగ్ స్టర్ బెదిరించాడు. బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రష్మిక.. కంప్లీట్ వుమన్

సాధారణంగా హీరోయిన్స్ అంటే కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితమవుతారు అనే అపోహ ఒకప్పుడు ఉండేది. కానీ ఆ అపోహలను ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ బ్రేక్ చేస్తున్నారు. భిన్న విభిన్నమైన పాత్రలు పోషిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. అవకాశం దొరకాలే కానీ తమ సత్తా ఏంటో చూపించడానికి సిద్ధం అంటున్నారు ఈ ముద్దుగుమ్మలు.. అలాంటి వారిలో ప్రథమ స్థానంలో నిలిచింది రష్మిక మందన్న. రష్మిక అదృష్టం ఎలా ఉందంటే.. కేవలం 11 నెలల్లోనే ఏకంగా ఐదు విభిన్నమైన పాత్రలు పోషించి, ఆ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. రష్మిక పాత్రల విషయానికి వస్తే.. పుష్ప 2 సినిమాలో శ్రీవల్లి పాత్రలో నటించి అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత ఛావా సినిమాలో యేసు భాయ్ పాత్రతో రాజసం ఉట్టి పడేలా.. రాజ్యాన్ని కాపాడే పాత్రలో నటించి మెప్పించింది. కుబేర సినిమాలో సమీరా పాత్రలో బిచ్చగాడికి సహాయం చేసే ఒక అద్భుతమైన పాత్రతో ఆకట్టుకుంది. ముఖ్యంగా హీరోయిన్ క్యారెక్టర్ లాగా కాకుండా ఒక విభిన్నమైన పాత్ర పోషించింది రష్మిక. ఆయుష్మాన్ ఖురానా హీరోగా వచ్చిన థామా సినిమాలో బేతాళ పాత్రతో భయపెట్టేసింది. ఇక ఇటీవల వచ్చిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో ఇన్నోసెంట్ అమ్మాయి పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఇలా ఒక్కో సినిమాతో ఒక్కో పాత్రను హైలైట్ చేస్తూ.. ఐదు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలు చేసి ప్రేక్షకులను అలరించింది రష్మిక.



## జాన్వీకి పెద్ది బ్రేక్ వచ్చేనా?



బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది.

### ఆ నెంబర్ నాది కాదు..
## రియాక్ట్ అవకండి

పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కాంతార చాప్టర్1 మూవీతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు నటి రుక్మిణి వసంత్. రీసెంట్ గా అమ్మడు తన పేరుతో జరుగుతున్న ఓ మోసంపై ఫ్యాన్స్ ను, ప్రజలను అప్రమత్తం చేశారు. ఓ గుర్తు తెలియని వ్యక్తి తన పేరుని వాడుకుని కొంతమందిని సంప్రదిస్తున్నాడని, అతడితో జాగ్రత్తగా ఉండాలని రుక్మిణి అందరికీ సూచించారు. ఈ విషయంలో రుక్మిణి తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేశారు. ఎంతో ముఖ్యమైన హెచ్చరిక అంటూ పోస్ట్ పెట్టారు రుక్మిణి. ఓ నెంబర్‌ను వాడుతున్న ఓ వ్యక్తి, తన పేరు చెప్పుకుంటూ తప్పుడు ఉద్దేశాలతో పలువురిని సంప్రదిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, తనకు, ఆ నెంబర్ కు ఎలాంటి సంబంధం లేదని, ఆ నెంబర్ నుంచి వచ్చే కాల్స్, మెసేజెస్ ఫేక్ అని, దయచేసి ఎవరూ వాటికి రియాక్ట్ అవొద్దంటూ రుక్మిణి కోరారు.



## జాన్వీ స్వరూప్ స్టన్నింగ్ లుక్స్

ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో స్టార్ కిడ్ లాంచ్‌కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, మంజుల కూతురు జాన్వీ స్వరూప్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతోందని రీసెంట్‌గా అఫీషియల్ న్యూస్ వచ్చేసింది. ఈ న్యూస్‌తో ఘట్టమనేని ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అయితే, తన ఫస్ట్ మూవీ సెట్స్ మీదకు వెళ్లకముందే, జాన్వీ కెమెరా ముందు తన టాలెంట్ చూపించేయడం విశేషం. లేటెస్ట్ గా, ఈ స్టార్ కిడ్ ఒక ఫేమస్ జ్యువెలరీ బ్రాండ్ "కౌశిక్ గోల్డ్ అండ్ డైమండ్స్"కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. దీనికి సంబంధించిన యాడ్స్, ఫోటోషూట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ యాడ్స్ చూస్తే.. ఇవి నార్మల్ కమర్షియల్స్‌లా లేవు. ఒక భారీ బడ్జెట్ సినిమా టీజర్‌ను తలపించేలా, చాలా రిచ్‌గా, రాయల్‌గా ప్లాన్ చేశారు. ముఖ్యంగా జాన్వీ లుక్స్ అదుర్స్ అనిపిస్తున్నాయి.

## ప్రభాస్ కాల్షీట్లన్నీ డిస్టర్బ్

ప్రకృతిలో ఎక్కడో జరిగే ఓ మూమెంట్ మరెక్కడో జరిగే ఇంకో మూమెంట్ ను డిసైడ్ చేస్తుందని ఓ సినిమాలో డైలాగుంది. ఈ విషయం అక్షరాలా నిజమని చాలా విషయాలు ప్రూవ్ చేశాయి. ఇండస్ట్రీలో సినిమాలు కూడా అంతే. ఓ సినిమా వల్ల మరెన్నో సినిమాలు ఆలస్యమవుతూ ఉంటాయి. ఒక సినిమా ఆలస్యమైతే ఆ ఎఫెక్ట్ మిగిలిన సినిమాలపై పడుతుంది. అసలు విషయానికొస్తే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లైనప్ లో పలు ప్రాజెక్టులున్నాయి. ప్రభాస్ చేస్తున్న సినిమాల్లో ఓ మూవీ లేటవడంతో ఆ ఎఫెక్ట్ తన లైనప్ లోని మిగిలిన సినిమాలపై పడింది. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ షూటింగ్ లేటవడం వల్ల హను రాఘవపూడితో చేస్తున్న ఫౌజి షూటింగ్ లేటైంది. ఈ రెండింటి వల్ల సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ కూడా ఆలస్యమైంది. ప్రభాస్ తో కలిసి స్పిరిట్ ను సెట్స్ పైకి తీసుకెళ్లడానికి సమ్మర్ నుంచే సందీప్ రెడ్డి వంగా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం రెండు సినిమాలను సమాంతరంగా షూటింగ్ చేస్తున్న ప్రభాస్, స్పిరిట్ సినిమా కోసం తన అన్ని కమిట్‌మెంట్స్ ను పూర్తి చేసుకుని కాల్షీట్స్ మొత్తాన్ని స్పిరిట్ కోసమే కేటాయించాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ కూడా సందీప్ రెడ్డి వంగాకు హామీ ఇచ్చారు. త్వరలోనే స్పిరిట్ షూటింగ్ మొదలవనుంది. ఈ కారణంతో కల్కి2 షూటింగ్ లేటవుతుంది. ఇప్పటికే నాగ్ అశ్విన్ కల్కి2 స్క్రిప్ట్ వర్క్ ను పూర్తి చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ ను కూడా ముగించారు. కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ తో ముందుగా ఈ సీక్వెల్ షూటింగ్ ను మొదలుపెడితే తర్వాత ప్రభాస్ షూటింగ్ లో జాయిన్ అవుతారులే అనుకున్నారు కానీ ఇప్పుడు ప్రభాస్ మరో ఏడాది పాటూ బిజీగా ఉండటంతో కల్కి సీక్వెల్ లేటవుతుంది.






సిరీస్ భారత్ కైవసం!



## రిచాకు డీఎస్పీ ఉద్యోగం

వరల్డ్ కప్ ఛాంపియన్ రీచా ఘోష్‌పై వరాల జల్లు కురిసింది. భారత జట్టు విజయంలో కీలకమైన రీచాకు స్వరాష్ట్రం బెంగాల్‌లో ఘన స్వాగతంతో పాటు ఊహించని పదవి దక్కింది. శనివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో వికెట్ కీపర్, బ్యాటర్‌ను డీఎస్పీగా నియమించింది బెంగాల్ ప్రభుత్వం. విశ్వ విజేతగా దేశం, రాష్ట్రం ఖ్యాతిని ఇనుమడింపజేసిన రీచాను సన్మాన వేడుకలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెల్లడించారు. ప్రపంచకప్‌లో విధ్వంసక ఆటతో చెలరేగిన రీచా ఘోష్ భారత జట్టుకు నిఖార్సైన ఫినిషర్ అనిపించుకుంది. తనదైన దూకుడుతో టీమిండియా చరిత్ర సృష్టించడంలో కీలకమైన రీచాకు స్వరాష్ట్రం బెంగాల్‌లో భారీ స్వాగతం లభించింది. శుక్రవారం సొంత ప్రాంతం సిలిగురి చేరుకున్న ఆమెను శనివారం ప్రభుత్వం, బెంగాల్ క్రికెట్ సంఘం ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలోనే రీచాకు డీఎస్పీ హోదాను ఖరారు చేశారు సీఎం మమతా బెనర్జీ. యావత్ దేశం గర్వించదగ్గ విజయంలో తనవంతు పాత్రను సమర్థంగా పోషించిన ఆమెకు రూ.34 లక్షల చెక్కును ప్రదానం చేశారు. క్యాబ్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, మాజీ పేసర్ ఝులాన్ గోస్వామి, ముఖ్యమంత్రి మమత చేతుల మీదుగా రీచా చెక్కును అందుకున్నారు. రాష్ట్రంలో మహిళా క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలిచినందుకు రీచాకు బెంగాల్ అత్యున్నత పౌర పురస్కారమైన 'బంగా బిబుసాన్' అవార్డును ప్రకటించారు.




# ఆఖరి టీ20 రద్దు

ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా సిరీస్ విజయంతో ముగించింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివార జరిగిన ఆస్ట్రేలియా-భారత్ ఆఖరి టీ20 వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఈ సిరీస్‌ను 2-1తో టీమిండియా కైవసం చేసుకుంది. వర్షం కారణంగా ఈ ఐదు టీ20ల సిరీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌గా మారిపోయింది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ విజయంతో వరల్డ్ ఛాంపియన్‌గా టీమిండియా తమ సత్తాను చాటింది. మూడు వన్డేల సిరీస్‌ను 1-2తో కోల్పోయిన భారత్.. టీ20 సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకొని ఈ పర్యటనను ఘనంగా ముగించింది. ఆఖరి టీ20లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ మ్యాచ్ ఆగిపోయే సమయానికి 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(16 బంతుల్లో 6 ఫోర్లతో 29 బ్యాటింగ్), అభిషేక్ శర్మ(13 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23) దూకుడుగా ఆడారు. బెన్ ద్వార్షుయిస్ వేసిన తొలి ఓవర్‌లోనే ఐదు పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్లేన్ మ్యాక్స్‌వెల్ నేలపాలు చేయగా.. 11 పరుగుల




వ్యక్తిగత స్కోర్ వద్ద నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో ఇచ్చిన మరో ఈజీ క్యాచ్‌ను ద్వార్షుయిస్ చేజార్చాడు. ఈ రెండు అవకాశాలతో అభిషేక్ శర్మ చెలరేగాడు. క్యాచ్ వదిలిన మరుసటి బంతికే సింగిల్ తీసి టీ20ల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. టీ20ల్లో అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. గత మూడు టీ20ల్లో పేలవ ఫామ్‌తో సతమతమైన శుభ్‌మన్ గిల్...ఈ మ్యాచ్‌లో మాత్రం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాడు. అభిషేక్ తడబడినా వరుస బౌండరీలతో జోరు కనబర్చాడు. ఈ క్రమంలో ప్రతికూల వాతావరణం మ్యాచ్‌కు అడ్డంకిగా మారింది. వర్షం రాకపోయినా.. మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతో పాటు భారీ ఉరుములతో కూడిన గాలివాన వస్తుందనే హెచ్చరికల నేపథ్యంలో అంపైర్లు ఆటను నిలిపేసారు. ఆ కాసేపటికే భారీ వర్షం కురవడంతో ఆట సాధ్యం కాలేదు. వర్షం మరింత పెరగడంతో అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## గంభీర్, సూర్యకు థ్యాంక్స్: అభిషేక్ శర్మ

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ధన్యవాదాలు తెలిపాడు. వారి సహకారంతోనే తాను దూకుడుగా ఆడగలుగుతున్నానని చెప్పాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన అభిషేక్ శర్మ(163) ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా మాట్లాడిన అభిషేక్ శర్మ తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు. 'నేను ఈ సిరీస్ కోసం ఎదురు చూశాను. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నామని తెలిసినప్పుడే నేను చాలా ఉత్సాహానికి గురయ్యాను. ఆస్ట్రేలియా పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంటాయని తెలుసు. ఈ సిరీస్ మధ్యలో కూడా నాకు ఇదే అభిప్రాయం కలిగింది. మేం ఇంకా భారీ లక్ష్యాలను నమోదు చేయాగలమనిపించింది. హాజెల్ వుడ్ వంటి బౌలర్ ఉండటం ఏ జట్టుకైనా ప్రయోజనకరమే. అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతనితో పోరును నేను ఆస్వాదించాను. గతంలోనే బ్యాటర్లు, బౌలర్ల మధ్య పోరును ఆస్వాదిస్తానని చెప్పాను. హాజెల్ వుడ్ వరల్డ్ క్లాస్ బౌలర్. మంచి క్రికెట్ ఆడాలన్నా.. భవిష్యత్తులో మెరుగ్గా రాణించాలన్నా వరల్డ్ క్లాస్ బౌలర్లను ఎదుర్కోవాలి. జట్టు కోసం బాగా ఆడాలంటే ఈ రకమైన బౌలర్లను ఎదుర్కోవాలి. మా కెప్టెన్, కోచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. నచ్చినట్లు ఆడమనే స్వేచ్ఛ వారు నాకు ఇచ్చారు. ఒక బ్యాటర్‌గా 20, 30 పరుగులే చేయడం సరికాదు. కానీ, జట్టుకు మూమెంటమ్ సెట్ చేయాలనే బాధ్యతను వారు నాకు ఇచ్చారు. అందుకోసం నేను నెట్స్‌లో, ఆఫ్ సీజన్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది. అతిపెద్ద క్రికెట్ టోర్నీ. ప్రపంచకప్ ఆడటం నా కల. చిన్నప్పటి నుంచి ఈ టోర్నీ గురించే కలలు కన్నాను. నా దేశానికి ప్రపంచకప్ అందివ్వాలనుకున్నాను. ఆ టోర్నీకి నేను సిద్ధంగా ఉండేలా చూసుకుంటాను.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.







## మా ఆటగాళ్లంతా ప్రమాదకరం

సమష్టి ప్రదర్శనతోనే ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌ను కైవసం చేసుకున్నామని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లతో ఆడటం మెగా టోర్నీకి గొప్ప సన్నాహకంగా మారుతుందని తెలిపాడు. 'కాన్‌బెర్రాలో జరిగిన తొలి మ్యాచ్ కూడా పూర్తవ్వాలని కోరుకున్నాం. కానీ వర్షం మన నియంత్రణలో లేని విషయం. ఈ సిరీస్‌లో మా ఆటగాళ్లంతా సహకరించిన తీరు, ముఖ్యంగా 0-1తో వెనుకంజలో నిలిచిన స్థితి నుంచి మేం పుంజుకున్న విధానం అద్భుతం. ఈ గెలుపు క్రెడిట్ ఆటగాళ్లదే. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాకు ఇది గొప్ప సిరీస్. పేసర్లు, స్పిన్నర్లు అద్భుతంగా రాణించారు. బుమ్రా-అర్ష్‌దీప్ సింగ్‌లది చాలా ప్రమాదకరమైన కాంబినేషన్. అక్షర్, వరుణ్ కూడా తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. గత మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్ కూడా రాణించాడు. మా ఆటగాళ్లంతా ఇప్పటికే చాలా టీ20 క్రికెట్ ఆడారు. జట్టు కోసం ఏమైనా చేయగలరు. జట్టులోని ఆటగాళ్లంతా అద్భుతంగా రాణిస్తున్నందున తుది జట్టు ఎంపిక స్వీట్ హెడెక్ మారింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ వంటి మూడు బలమైన జట్లతో ఆడటం.. ప్రపంచకప్ టోర్నీకి గొప్ప సన్నాహకంగా ఉంటుంది' అని పేర్కొన్నాడు.

## ఆసియా కప్ వివాదం పరిష్కారానికి కమిటీ

భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది.




ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు. నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది. సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి. ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి.

ఈవార్తలు
# ప్రజావాణి
సంపాదకీయం
నేటి ఈవార్తలు
ఆదివారం 9-11-2025
www.evarthalu.com

వంశపారంపర్యత (ఆండ్రోజెనెటిక్ అలోపేసియా): ఇది జుట్టు రాలడానికి అత్యంత సాధారణ కారణం. దీనిని తరచుగా పురుషులలో బట్టతల లేదా స్త్రీలలో బట్టతల అని పిలుస్తారు. ఇది వారసత్వంగా వస్తుంది , కాలక్రమేణా జుట్టు క్రమంగా పలచబడటానికి దారితీస్తుంది. పురుషులలో జుట్టు వెనక్కి పోవడం లేదా తలపై (బట్టతల) పలచబడటం, స్త్రీలలో తల అంతటా జుట్టు పలుచబడటం దీని ముఖ్యమైన లక్షణాలు.





# జుట్టు రాలుతోందా?



జుట్టు రాలడం అనేది స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారినీ, ప్రాంతాల వారినీ వేధించే ఒక సాధారణ సమస్య. రోజూ కొన్ని వెంట్రుకలు రాలడం సహజమే అయినా, అధికంగా జుట్టు రాలడం ఆందోళన కలిగిస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని తగ్గిస్తుంది. అయితే, సరైన అవగాహన, సకాలంలో చికిత్స, , నిరంతర సంరక్షణతో జుట్టు రాలడాన్ని నియంత్రించవచ్చు. జుట్టు రాలడానికి గల కారణాలను తెలుసుకోవడం, ప్రభావవంతమైన చికిత్సా పద్ధతులు, ఆచరణీయమైన పరిష్కారాలు , ప్రత్యేకమైన ఆహారం ద్వారా ఆరోగ్యకరమైన, ఒత్తైన జుట్టును తిరిగి పొందవచ్చు. జుట్టు రాలడం గురించి మనం వివరంగా తెలుసుకునే ముందు, సాధారణంగా జుట్టు ఎంత రాలుతుందో అర్థం చేసుకుందాం. సగటున, ఒక వ్యక్తికి రోజుకు 50 నుండి 100 వెంట్రుకలు రాలడం సహజం. ఇది పూర్తిగా సాధారణమైనది. అధికంగా జుట్టు రాలడాన్ని గమనించినప్పుడు, సాధారణం కంటే ఎక్కువ వెంట్రుకలు ముందుగానే టెలోజెన్ దశలోకి ప్రవేశిస్తున్నాయని తెలుసుకోవాలి. జుట్టు రాలడానికి మూల కారణాన్ని గుర్తించడం ముఖ్యం. జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉండవచ్చుబీ అవి తాత్కాలిక సమస్యల నుండి దీర్ఘకాలిక పరిస్థితుల వరకు విస్తరించి ఉంటాయి.

## హార్మోన్ల అసమతుల్యత:

థైరాయిడ్ సమస్యలు: థైరాయిడ్ గ్రంథి అధికంగా పనిచేసినా (హైపర్‌థైరాయిడిజం) లేదా తక్కువగా పనిచేసినా (హైపోథైరాయిడిజం) జుట్టు పెరుగుదల చక్రం దెబ్బతిని, జుట్టు విపరీతంగా రాలడానికి దారితీస్తుంది.

**పీసీఓఎస్ (పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్): మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత, ముఖ్యంగా ఆండ్రోజెన్ల (పురుష హార్మోన్లు) అధిక ఉత్పత్తి వల్ల తలపై జుట్టు పలచబడి, శరీర వెంట్రుకలు పెరగవచ్చు.**

గర్భధారణ , ప్రసవం: చాలా మంది మహిళలు ప్రసవించిన కొన్ని నెలల తర్వాత హార్మోన్ల మార్పుల వల్ల గణనీయంగా జుట్టు రాలడాన్నిఅనుభవిస్తారు. ఇది సాధారణంగా తాత్కాలికమే.

**మెనోపాజ్: మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గడం కూడా జుట్టు పలచబడటానికి దోహదం చేస్తుంది.**

ఒత్తిడి (టెలోజెన్ ఎఫ్లూవియమ్): తీవ్రమైన శారీరక లేదా మానసిక ఒత్తిడి (ఉదాహరణకు, శస్త్రచికిత్స, తీవ్రమైన అనారోగ్యం, డిప్రెషన్, తీవ్రమైన మానసిక రుగ్మత మొదలైనవి) పెద్ద సంఖ్యలో జుట్టు కుదుళ్లను దెబ్బతీయవచ్చు. ఈ రకమైన జుట్టు రాలడం సాధారణంగా ఒత్తిడి కలిగిన సంఘటన జరిగిన 2-3 నెలల తర్వాత జరుగుతుంది , సాధారణంగా తిరిగి మామూలు స్థితికి వస్తుంది.

**పోషకాహార లోపాలు: మీ జుట్టు కుదుళ్లకు స్థిరమైన పోషకాల సరఫరా అవసరం.**

## జుట్టు రాలడంలో మూడు ప్రధాన దశలు:

ఎనాజెన్ (పెరుగుదల దశ): ఇది వెంట్రుకలు చురుకుగా పెరిగే దశ, సాధారణంగా 2-7 సంవత్సరాలు ఉంటుంది. మీ జుట్టులో సుమారు 85-90% ఎప్పుడూ ఈ దశలోనే ఉంటుంది.

కాటాజెన్ (పరివర్తన దశ): ఇది 2-3 వారాలు ఉండే చిన్న పరివర్తన దశ, ఈ సమయంలో వెంట్రుకల పెరుగుదల ఆగిపోతుంది.

టెలోజెన్ (విశ్రాంతి దశ): ఈ దశ సుమారు 2-4 నెలలు ఉంటుంది, ఆ తర్వాత వెంట్రుకలు రాలిపోతాయి, , కుదుళ్ల నుండి కొత్త వెంట్రుకలు పెరగడం ప్రారంభమవుతుంది.



## జుట్టు రాలడానికి కారణాలు:

ఐరన్: ఐరన్ లోపం వల్ల వచ్చే రక్తహీనత జుట్టు రాలడానికి చాలా సాధారణ కారణం, ముఖ్యంగా మహిళల్లో.

ప్రోటీన్: జుట్టు ప్రధానంగా ప్రోటీన్ (కెరాటిన్) తో నిర్మితమై ఉంటుంది. తగినంత ప్రోటీన్ తీసుకోకపోవడం వల్ల జుట్టు బలహీనంగా, పెళుసుగా మారి ఎక్కువ రాలడానికి దారితీస్తుంది.

విటమిన్లు (ముఖ్యంగా బయోటిన్, విటమిన్ డి, విటమిన్ బి12): ఈ విటమిన్లు జుట్టు ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయి.

జింక్: జింక్ లోపం కూడా జుట్టు పలచబడటానికి దారితీస్తుంది.

మందులు: కొన్ని మందులు జుట్టు రాలడాన్ని దుష్ప్రభావంగా కలిగి ఉండవచ్చు, వీటిలో:

### వైద్య పరిస్థితులు:

అలోపేసియా ఏరియాటా: ఇది ఒక ఆటోఇమ్యూన్ పరిస్థితి, దీనిలో రోగనిరోధక వ్యవస్థ పొరపాటున జుట్టు కుదుళ్లపై దాడి చేస్తుంది, దీనివల్ల అక్కడక్కడా గుండ్రంగా జుట్టు రాలిపోతుంది.

తలపై ఇన్ఫెక్షన్లు: రింగ్‌వార్మ్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు పొరలు పొరలుగా దురదతో కూడిన మచ్చలకు , జుట్టు రాలడానికి కారణమవుతాయి.

ల్యూపస్: ఇది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి, దీనివల్ల మచ్చలతో కూడిన బట్టతల రావచ్చు.

## జుట్టు స్టైలింగ్ , సంరక్షణ పద్ధతులు:

జుట్టును గట్టిగా లాగి ముడి వేయడం, జడలు అల్లడం వంటి గట్టి కేశాలంకరణల వల్ల వెంట్రుకల మూలాలపై నిరంతరం ఒత్తిడి పడి ట్రాక్షన్ అలోపేసియాకు దారితీస్తుంది. అధిక వేడితో స్టైలింగ్ చేయడం (స్ట్రెయిట్నర్లు, కర్లింగ్ ఐరన్లు, బ్లో డ్రైయర్లు). తీవ్రమైన రసాయన చికిత్సలు (పెర్మ్‌లు, రిలాక్సర్‌లు, బ్లీచింగ్). అధికంగా దువ్వడం లేదా గట్టిగా టవల్‌తో రుద్దడం. బరువు తగ్గడం: వేగంగా లేదా గణనీయంగా బరువు తగ్గడం, ముఖ్యంగా కఠినమైన ఆహార నియమాల వల్ల జరిగితే, తాత్కాలికంగా జుట్టు రాలడానికి దారితీస్తుంది.

## చికిత్స మార్గాలు

స్వీయ నివారణలు సరిపోనప్పుడు లేదా జుట్టు రాలడం తీవ్రంగా ఉన్నప్పుడు, నిపుణులైన వారి నుంచి చికిత్స తీసుకోవడం అవసరం అవుతుంది. ఒక చర్మవ్యాధి నిపుణుడు లేదా ట్రైకాలజిస్ట్ జుట్టు రాలడానికి గల కారణాన్ని కచ్చితంగా నిర్ధారించి, సరైన చికిత్సను సూచించగలరు. జుట్టు రాలడాన్ని నియంత్రించడంలో, కొన్ని రకాల మందులు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. వీటిని సాధారణంగా చర్మవ్యాధి నిపుణుల సలహా మేరకు వాడాలి. మినాక్సిడిల్: ఇది ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (వంశపారంపర్యంగా వచ్చే బట్టతల) కోసం ఉపయోగించే మందు. ఇది జుట్టు కుదుళ్లకు రక్త ప్రసరణను పెంచుతుంది , జుట్టు పెరుగుదల దశ (ఎనాజెన్) ను పొడిగిస్తుంది. ఫినాస్టరైడ్: ఇది పురుషులలో ఆండ్రోజెనెటిక్ అలోపేసియా కోసం వాడే ఒక ప్రిస్క్రిప్షన్ మందు. ఇది డీహెచ్‌టీ అనే హార్మోన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, ఈ హార్మోన్ జుట్టు కుదుళ్లను చిన్నదిగా చేస్తుంది. స్పైరోనోలాక్టోన్: మహిళల్లో హార్మోన్ల కారణం వల్ల జుట్టు రాలడానికి, ముఖ్యంగా పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ ఉన్నవారికి ఇది ఒక ప్రిస్క్రిప్షన్ మందు. కార్టికోస్టెరాయిడ్స్: అలోపేసియా ఏరియాటా వంటి ఆటోఇమ్యూన్ సమస్యలకు, రోగనిరోధక ప్రతిస్పందనను అణచివేయడానికి వీటిని ఉపయోగిస్తారు. ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా థెరపీ: ఈ పద్ధతిలో, మీ రక్తం నుండి కొద్ది మొత్తంలో ప్లేట్‌లెట్‌లను (ఇవి గ్రోత్ ఫ్యాక్టర్లతో నిండి ఉంటాయి) కేంద్రీకరించి, ఆ పీఆర్పీని తలపైకి ఇంజెక్ట్ చేస్తారు. పీఆర్పీ జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందని , ఇప్పటికే ఉన్న జుట్టును దట్టంగా చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.



## జీవనశైలి మార్పులు

- జుట్టు రాలడం తీవ్రంగా ఉన్నప్పుడు నిపుణుల చికిత్సలు అవసరం అయినప్పటికీ, అనేక సందర్భాలలో సాధారణ చిట్కాలు , జీవనశైలి మార్పుల ద్వారా జుట్టు రాలడాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు.
- జుట్టును సున్నితంగా కడగండి: సల్ఫేట్ రహిత, తేలికపాటి షాంపూని వాడండి. వేడి నీటిని ఉపయోగించడం మానుకోండి, ఎందుకంటే ఇది జుట్టులోని సహజ నూనెలను తొలగిస్తుంది.
- నియమితంగా కండిషనర్ వాడండి: జుట్టుకు తేమను అందించడానికి , చిట్లడం నివారించడానికి మంచి కండిషనర్‌ను ఉపయోగించండి.
- జాగ్రత్తగా చిక్కులు తీయండి: తడి జుట్టుకు చిక్కులు తీసేటప్పుడు వెడల్పాటి పళ్లతో ఉన్న దువ్వెనను వాడండి, చివర్ల నుండి ప్రారంభించి పైకి దువ్వండి.
- హీట్ స్టైలింగ్‌ను తగ్గించండి: బ్లో డ్రైయర్‌లు, ఫ్లాట్ ఐరన్‌లు, , కర్లింగ్ ఐరన్‌ల వాడకాన్ని తగ్గించండి. తప్పనిసరిగా వాడాల్సి వస్తే, హీట్ ప్రొటెక్టెంట్ స్ప్రేని అప్లై చేయండి.
- గట్టి కేశాలంకరణలను నివారించండి: గట్టి పోనీటైల్స్, చిక్కులతో కూడిన జడలు లేదా ఇతర గట్టి హెయిర్‌స్టైల్స్ నుండి మీ జుట్టుకు విరామం ఇవ్వండి. ఇది ట్రాక్షన్ అలోపేసియాను నివారిస్తుంది.
- వీలైనంతవరకు ఆరబెట్టండి: మీ జుట్టును సహజమైన గాలితో ఆరనివ్వండి.

## జుట్టు సంరక్షణకు చిట్కాలు

జుట్టు కుదుళ్లకు రక్త ప్రసరణను పెంచడానికి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి క్రమం తప్పకుండా, సున్నితంగా తలపై మసాజ్ చేయండి. కొబ్బరి నూనె లేదా ఆలివ్ నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల రోజ్‌మేరీ లేదా పిప్పర్‌మెంట్ వంటి ఎసెన్షియల్ ఆయిల్స్‌ను (ఎప్పుడూ ఎసెన్షియల్ ఆయిల్స్‌ను పలుచబరిచి వాడాలి) కలిపి వాడవచ్చు. ఉల్లిపాయ రసంలో సల్ఫర్ పుష్కలంగా ఉంటుంది, ఇది తలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని , కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. తాజా ఉల్లిపాయ రసాన్ని తలకు అప్లై చేసి, 15-30 నిమిషాలు ఉంచి, ఆపై షాంపూతో కడగండి. మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి, పేస్ట్‌గా రుబ్బుకోవడం ద్వారా ప్రోటీన్ , నికోటినిక్ యాసిడ్‌లను అందిస్తుంది, ఇవి రెండూ జుట్టు పెరుగుదలకు చాలా ప్రయోజనకరమైనవి. ఈ పేస్ట్‌ను తలకు , జుట్టుకు అప్లై చేసి, 30 నిమిషాలు ఉంచి, ఆపై శుభ్రం చేసుకోండి.

**హెయిర్ ఫాల్ డైట్: తినే ఆహారం మీ జుట్టు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహార ప్రణాళిక బలమైన, ఆరోగ్యకరమైన జుట్టుకు ప్రాథమికమైనది , జుట్టు రాలడాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జుట్టు కెరాటిన్ అనే ప్రోటీన్‌తో తయారవుతుంది. ఆరోగ్యకరమైన జుట్టుకు అవసరమైన పోషకాలను అందించడానికి తగినంత ప్రోటీన్ తీసుకోవడం ముఖ్యం. తక్కువ కొవ్వు ఉండే మాంసాలు (కోడి, చేపలు), గుడ్లు, పాల ఉత్పత్తులు (పాలు, పెరుగు, పనీర్), పప్పుధాన్యాలు (కందులు, బీన్స్, శనగలు), గింజలు, నట్స్, సోయా పనీర్ (టోఫు) తీసుకోవాలి. జుట్టు కుదుళ్లకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి ఐరన్ చాలా అవసరం. ఐరన్ లోపం రక్తహీనతకు , జుట్టు రాలడానికి దారితీస్తుంది. ఐరన్ అనేది ముఖ్యంగా ఆకుకూరలు, కాలే, కందులు, బీన్స్, ఎర్ర మాంసం, కోడి మాంసం, ఫోర్టిఫైడ్ తృణధాన్యాలలో పుష్కలంగా ఉంటుంది. ఐరన్ శోషణను పెంచడానికి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలతో (సిట్రస్ పండ్లు, క్యాప్సికమ్) కలిపి తీసుకోండి. ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు జుట్టు కుదుళ్లను పోషిస్తాయి. తల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. ఇవి కొవ్వు చేపలు (సాల్మన్, మాకెరెల్, సార్డిన్‌లు), అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లలో ఎక్కువగా ఉంటాయి.**

- విష్ణుప్రియ వర్ధండి, డెర్మటాలజిస్ట్, హైదరాబాద్

OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.